భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

11, నవంబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

# ఆర్మీ, సహాయ సహకారాలకు ఆర్థిక సహాయం చేద్దాం: అదనపు కలెక్టర్ నగేష్




భారత్ సమాచార్, మెదక్ జిల్లా: ఆర్మీ ,సహాయ సహకారాలకు ఆర్థిక సహాయం చేద్దామని  జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో భారత స్కాట్ అండ్ గైడ్స్ వారి వారోత్సవాల్లో భాగంగా భారత్ స్కాట్ అండ్ గైడ్స్ స్టిక్కర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ ఆవిష్కరించిన స్టిక్కర్స్ ను పాఠశాల స్కాట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు విక్రయించగా వచ్చే డబ్బులను ఆర్మీ, సహాయ సహకారాలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు . భారత్ స్కాట్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందిన వారు పాఠశాల,,ప్రభుత్వ ,ప్రైవేట్ సంస్థలో విక్రఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాధకిషన్, భారత్ స్కాట్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఇప్ప రాజేందర్,నాగరాజు,జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar